

## జాతిపితకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 03 గురువారం సంపుటి : 28 సంచిక : 236

# అహింసా మార్గంలో నడవడమే మహాత్మునికి నిజమైన నివాళి



**- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**

అగ్ని న్యూస్, ఒంగోలు (అక్టోబర్ 02): అహింసా పద్ధతులను పాటిస్తూ శాంతి మార్గంలో సత్యవంతంగా జీవించడమే మహాత్మా గాంధీకి నిజమైన నివాళి అని రాష్ట్రసాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి అభిప్రాయపడ్డారు. గాంధీ జయంతి సందర్భంగా ఒంగోలు పట్టణంలోని గాంధీ రోడ్ లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆచరించి మనకు ఆదర్శం గా ఉన్నారని చెప్పారు. సత్యం, అహింస ల ద్వారా బ్రిటిష్ వారి ని తిప్పి కొట్టిన మహనీయుడు గాంధీజీ అని అన్నారు. ఆయన బాటలో నడుస్తూ స్వచ్ఛ భారత్, అహింసా పద్ధతులను పాటిస్తూ జీవించడమే మహాత్మునికి నిజమైన నివాళి అని అన్నారు.ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల వారికి ప్రభుత్వ ఫలాలు అందాలని అన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కోసం ప్రస్తుతం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.ఇదే గాంధీజీ కి ఘనమైన నివాళి అని అన్నారు.నివాళులర్పించిన వారిలో అయినాబత్తిన ఘనశ్యామ్, తాతా ప్రసాద్ పాల్గొన్నారు.

## మాజి ఎమ్మెల్యే జంకెని పరామర్శించిన ఆదిమూలపు,,అన్నా



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 02): ఇటీవల అనారోగ్యంతో(వైరల్ ఫీవర్) బాధ పడుతూ హైదరాబాద్ అపోలో హాస్పిటల్ లో చికిత్స తీసుకుని మార్కాపురం నివాసానికి చేరు కున్న మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు లు బుధవారం సాయంత్రం కలిసి పరామర్శించారు. ఆరోగ్యం ప్రస్తుతం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. మరి కొన్నిరోజులు ఆహారనియమాలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాల గురించి చర్చించుకుంటున్నారు.

## జాతిపితకు నివాళులు అర్పించిన జనసేన నేత కాశీనాథ్



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 02): జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ రామకృష్ణ, దుగ్గి రామిరెడ్డి,పూజా లక్ష్మీ, పిచ్చయ్య, నాగార్జున మరియు జనసేన కార్యకర్తలు

2లో

# రైతులు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయి

**- భూపతిపల్లి, నికరంపల్లి గ్రామసభల్లో ఎమ్మెల్యే కందుల**



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 02): రైతులు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అభిప్రాయపడ్డారు.మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా బుధవారం నికరంపల్లి, భూపతిపల్లి గ్రామ పంచాయతీలలో నిర్వహించిన గ్రామ సభల్లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం గ్రామసభ ప్రారంభించారు. పల్లెలు మంచి భవిష్యత్తుకు లోనవ్వాలని ఆకాంక్షిస్తూ 2025- 26 సం. ప్రతి గ్రామపంచాయతీలో ప్రజల సమక్షంలో గ్రామసభలను నిర్వహించి వారి ఊర్లకు కావలసిన మౌలిక వసతులను గ్రామసభ ద్వారా చర్చించి తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపే కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ మిషన్ పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలలో పనిచేయు పారిశుద్ధ్య కార్మికులను ఎమ్మెల్యే సత్కరించారు. కరోనా సమయంలో ప్రతిరోజు ఈ కార్మికులు స్వచ్ఛతా కార్యక్రమములలో పాల్గొని ప్రజలకు అంటువ్యాధులు రాకుండా పారిశుద్య లోపం జరగకుండా, మన ఆరోగ్యాన్ని కాపాడుతున్న వీరిని వీరి సేవను ప్రతి ఒక్కరూ గుర్తించాలని వీరిని సన్మానించడం , గౌరవించడం మన విధి అని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎంజీఎన్ఆర్ఇజిఎస్ గ్రామ సభల ద్వారా మీ గ్రామానికి కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేసుకొనే అవకాశం ఈ ప్రభుత్వం కల్పించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వెలుగొండ

2లో

## జాతిపితకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 02) : నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ సత్యం, అహింస ల ద్వారా బ్రిటిష్ వారి ని తిప్పి కొట్టిన మహనీయుడు గాంధీజీ అని అన్నారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయి

మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టుని సిఎం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నీటిని విడుదల చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన దృష్టిలో ఈ ప్రాంతం వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోని అన్ని జిల్లాలు సాగునీటి ఎద్దడి త్రాగునీటి ఎద్దడి నివారణకు ఆయన కృషి చేస్తున్నారని కావున వెలుగొండ ప్రాజెక్టు వచ్చేవరకు ఈ ప్రాంత రైతులు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అనుసంధానంతో ఉద్యానవన పంటలపై దృష్టి సారించి ఆర్థికంగా బలపడాలని ఆయన తెలియజేశారు. ఈ గ్రామ సభలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని, డివిజనల్ పంచాయతీ అధికార వై. భాగ్యవతి, ఏపీవో జీవరత్నం, పంచాయతీ రాజ్ ఏ ఈ మోహన్ రాజ్, పంచాయతీ కార్యదర్శులు మహేశ్వర్ రెడ్డి, హర్ష కుమార్, ఆర్ డబ్ల్యుఎస్ జె ఈ నాగరాజు,తదితర మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, నికరం పల్లె సర్పంచి గోగిరెడ్డి పార్వతమ్మ, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, గోలమార్ నాసర రెడ్డి, మార్కాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవ్వాజీ రామానుజుల రెడ్డి, గౌరవ సర్పంచులు గౌరవ ఎంపిటిసి సభ్యులు అందరూ ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతిపితకు నివాళులు అర్పించిన జనసేన నేత కాశీనాథ్

మొదటి పేజీ తరువాయి

పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పాత్ర అమోఘం అని అన్నారు. అహింసా పద్ధతులను పాటిస్తూ శాంతి మార్గంలో సత్యవంతంగా జీవించడమే మహాత్మా గాంధీ కి మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

## డాక్టర్ బాలాజీ ని అభినందించిన డివి.. శాసనాల



అగ్ని న్యూస్,ఒంగోలు(అక్టోబర్ 02) : ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన డాక్టర్ నూకసాని బాలాజీని బుధవారం ఆయన కార్యాలయంలో మార్కాపురం ఎయంసీ మాజీ చైర్మన్ డీవీ కృష్ణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీర బ్రహ్మం లు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా రాష్ట్రంలో మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. కొత్త ప్రాంతాలను టూరిజం ప్రాంతాలుగా గుర్తించి అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.

## మహాత్మునికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 02) : గాంధీ జయంతి సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మునిసిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ లు బుధవారం మహాత్మునికి ఘనంగా నివాళులు అర్పించారు. మునిసిపల్ కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలోక మిషనర్ నారాయణరావు, తెదేపా నేతలు కందుల రామిరెడ్డి, కౌన్సిలర్ నాలి కొండయ్య, నాయకులు వెంకటరెడ్డి, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ని విశ్వగురువు చేయడమే ప్రధాని మోడీ లక్ష్యం




అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 02): భారత దేశాన్ని విశ్వ గురువుగా చేయడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం అని బీజేపీ ఓబీసీ స్టేట్ లీడర్ రాజా శ్రీకాంత్ అన్నారు. మండలంలోని దరిమడుగు గ్రామం నందు నెక్ ఆఫ్ సంస్థ నిర్వహిస్తున్న విశ్వకర్మ యోజన శిక్షణ కార్యక్రమాలను ఆయన బుధవారం పరిశీలించి తదనంతరం శిక్షకుల తో మాట్లాడారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని, 18 రకాల చేతివృత్తుల వారికి గొప్ప చేయూత, చేతివృత్తుల, హస్త కళాకారులు ఆత్మ గౌరవం పెంపొందించే పథకం విశ్వకర్మ యోజన అని అన్నారు. ప్రధాని లక్ష్యం భారత్ నే విశ్వగురు చేయడమే అని లబ్ధిదారులు అందరూ ఈ పథకాన్ని వినియోగించు కోవాలి అని అన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ యోజన నియోజకవర్గ ఇన్చార్జి అల్లాకుల సుబ్బారావు, నెక్ ఆఫ్ సంస్థ నిర్వాహకులు లక్ష్మీ స్పోర్క్ పర్సన్ బోస్, బీజేపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసవి ప్రియ, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## జాతిపితకు ఘన నివాళులు



అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 02): మండల కేంద్రమైన అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మహాత్మ గాంధీ జయంతి సందర్బంగా అయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. తర్లుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెహ్రు యూత్ అధ్యక్షులు బేదుదూరి పుల్లయ్య ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సి హెచ్ ఓ తులసి ప్రసాద్ మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు గాంధీ అని ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారని తెలిపారు. సత్యము, అహింస గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అతని ఆయుధాలు అని , కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటాడు అని గాంధీ మహాత్ముని ఔనత్యాన్ని తెలిపారు . అనంతరం రోగులకు సర్పంచ్ పల్లెపోగు వరాలు, వాసవి క్లబ్ సభ్యులు, కూటమి నాయకులు పండ్లు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో యునాని ఆఫీసర్ సుష్మా ప్రియదర్శిని, ఫార్మసి ఆఫీసర్ రవి కుమార్, రిటైర్డ్ తహసీల్దార్ ఏం రామయ్య, కోఫ్షన్ అక్బర్ వలి టిడిపి నాయకులు ఈర్ల వెంకటయ్య, జాన్ బనియన్, ఎ స్ యం సి చైర్మన్ రాజా రామ్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు గాయం లక్ష్మి రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన మండల ఉపాధ్యక్షులు సూరే సువర్ణ, జనసేన నాయకులు రత్న కుమార్, వాసవి వనిత క్లబ్ సభ్యులు కృష్ణ వేణి, రత్తమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 02): పట్టణంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు చెత్త సంపద తయారీ కేంద్రం వద్ద గాంధీ జయంతి వేడుకలు, గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జయంతి సందర్బంగా వారి చిత్రపటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ కూటమి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. వారి సేవలు ఎనలేనివాని, పారిశుధ్య కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అలాగే వారి ఆరోగ్యం పరిరక్షణ చేసుకుంటూ ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో డి ఎల్ డి ఓ సాయికుమార్, పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ అరుణాబాయి, మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, టీడీపీ కూటమి నాయకులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ కళాశాల లో గాంధీ జయంతి వేడుకలు




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 02): ఎన్ ఎస్ ఎస్ వ్యవసాయ, ఉద్యాన, లా కళాశాలల నందు మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి ని బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్ వి ఎస్ కే రెడ్డి, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేటెడ్ డాక్టర్ ఆర్ వి ఎస్ కే రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వాతంత్ర ఉద్యమంలో అహింస విధానాన్ని ఎంచుకొని తద్వారా అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించడంలో విజయాన్ని సాధించారని సాధించిన స్వాతంత్ర్యాన్ని కోల్పోకుండా స్వేచ్ఛా యుతమైన వాతావరణంలో జీవించాలని దేశం యొక్క సమగ్రతను కాపాడాలని ఎందరో త్యాగధనులు త్యాగాలు చేయటం ద్వారా స్వాతంత్ర్యాన్ని తెచ్చుకోగలిగామని ఈ సందర్భంగా వారందరినీ జ్ఞాపకం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. అదేవిధంగా లాల్ బహుదూర్ శాస్త్రి దేశానికి రెండవ ప్రధానమంత్రిగా ఎనలేని సేవలు అందించారని పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో విజయాన్ని సాధించడంలో కీలక పాత్ర వహించారని , జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని ఇచ్చారని తెలిపారు. ఈయన కాలంలో వైట్, గ్రీన్ రెవల్యూషన్ ద్వారా పాల ఉత్పత్తి అదే విధంగా వ్యవసాయ సాగులో రైతులను ప్రోత్సహించారని తెలిపారు.దేశంలో ఉన్న ప్రజలు ఐక్యత కలిగి దేశం కొరకు దేశ రక్షణ కొరకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారని ఈ సందర్భంగా వారిద్దరిని స్మరణ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఏ ఒ ఎస్ బ్రహ్మ రెడ్డి అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరా కళాశాల లో జాతిపిత కి ఘన నివాళి



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 02): ఇందిర ఇంజనీరింగ్ కళాశాలలో గాంధీ జయంతి సందర్బంగా కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి జాతిపితకు ఘన నివాళులు అర్పించారు.వెన్న హనుమా రెడ్డి మాట్లాడుతూ స్ఫూర్తిని నింపే మహనీయుల్లో మహాత్మా గాంధీ ముందు వరుసలోనే ఉంటారు. బ్రిటిష్ పాలన నుండి మనకు స్వాతంత్ర్యం అందించిన గొప్ప వ్యక్తుల్లో ఆయన ఒకరు. ఆయన జయంతి సందర్భంగా మనం నేర్చుకోవాల్సిన జీవిత పాఠాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కందుల రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ గాంధీ జన్మ దినోత్సవాన్ని అక్టోబర్ 2 న భారతీయులంతా కచ్చితంగా పండుగలా నిర్వహించుకునే రోజు. మనలో స్ఫూర్తి నింపి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన మహనీయుడు గాంధీజీ అని ఆయన నుంచి మనం ఎంతో నేర్చుకున్నాం. శాంతి, న్యాయం, సమానత్వం, అహింస, సత్యం... ఇలా మానవతా విలువలను పెంచేందుకు గాంధీ ఎంతో కృషి చేశారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈసిఈ విభాగధిపతి పుష్పలత, ఈఈఈ విభాగధిపతి నసీమ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## జంకె వెంకటరెడ్డి ని పరామర్శించిన గుంటక



### - రాజకీయాలపై కొనసాగిన ఆసక్తికరమైన చర్చ

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 02): వైఎస్ఆర్ సిపి మాజీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి తో బుధవారం ఆయన నివాసంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,ప్రస్తుత రీడింగ్ రూమ్ సెక్రటరీ గుంటక సుబ్బారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి తరంలో చేసిన రాజకీయాన్ని, ఈ తరం ప్రస్తుతం చేస్తున్న రాజకీయాలను చర్చించుకున్నారు. జంకె వెంకట రెడ్డి,గుంటక సుబ్బారెడ్డి గత 35 సంవత్సరాల రాజకీయంలో గౌరవంగా హుందాతనంగా రాజకీయాలను చేశామని గుర్తుచేసుకున్నారు. ఈ భేటీ లో మాజీ డి ఆర్ డి యు సి మెంబర్ ఎమ్.ఎన్ రెడ్డి, గుంటక శంకర్ రెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, అన్వర్ పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం లక్ష విరాళం అందించిన ఐటీ వింగ్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 02):విజయవాడ వరద బాధితుల సహాయార్ధం మేము సైతం అంటూ యర్రగొండపాలెం నియోజకవర్గ వాసులు, హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఉద్యోగులు 1 లక్ష రూపాయల విరాళాన్ని చెక్ రూపంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కు అందించారు. ఎల్లప్పుడు నియోజకవర్గం తరపున ఏదోక సామాజిక సేవలు, అలాగే పార్టీ సేవల లో ముందుండే ఐటీ వింగ్ విజయవాడ బాధితుల సహాయార్ధం సాయమందించి మానవత్వం చాటుకున్నారు. ఐటీ వింగ్ కు ఎరిక్షన్ బాబు అభినందనలు తెలిపారు.

## మంచి మార్గాన్ని చూపిన దార్శనికుడు గాంధీజీ



అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 02):తర్లుపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి నిర్వహించారు. ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సూరెడ్డి రామ సుబ్బారెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ బుర్రి చందరశేఖర్ లు గాంధీ మహాత్ముని చిత్రపటానికి నివాళులు అర్పించారు. తర్లుపాడు గ్రామం లో గల సచివాలయం లో సర్పంచ్ పల్లెపోగు వరాలు, పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు, ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు గ్రామ సభ నిర్వహించారు. మొదటిగా మహాత్ముని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇంచార్జి ఎంపీడీఓ బుర్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో శాంతితో బ్రిటిష్ వారి సంకెళ్ళ నుండి విముక్తి కల్పించి భారతదేశానికీ సంపూర్ణ స్వాతంత్రము తీసుకొచ్చి గ్రామ స్వరాజ్యము కోసం తపించిన మహనీయుడు అని అన్నారు. గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సభలలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పొలాలలో రైతులకు నీటి కంధకాలు, పండ్ల తోటలు, గొర్రెలు మేకలు, కోళ్ల పెంపకం దారులకు షెడ్లు, నీటి కుంటలు, ఇంకుడు గుంతలు, పిట్లు వంటి ఎన్నో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తర్లుపాడు ఏపీఓ కొండయ్య మాట్లాడుతూ మహాత్మ గాంధీ ఉపాధి కార్యాలంలో పూర్తి వివరాలు తెలుసుకొని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎపియం పిచ్చయ్య మాట్లాడుతూ మన భారతదేశం బ్రిటిష్ దాస్య సృంకాలలో బంధీ అయ్యి ఉండి అట్టి మన భారతదేశం స్వాతంత్రము కోసం ఎందరో మహనీయులు పోరాడి తీసుకొచ్చారు అని అందులో ఒకరైన వారు మహాత్మ గాంధీ అని మన జాతి పిత అని అన్నారు. శాంతి, అహింస, మార్గం లో నడుస్తూ మంచి మార్గాన్ని చూపిన దార్శనికుడు అని అన్నారు. యువత గాంధీ ని ఆదర్శముగా తీసుకొని దేశానికీ మంచి పేరు తీసుకొచ్చేల ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధిహామీ పథకం టిఎ మహ్మద్ రఫీ, ఫీల్డ్ ఆఫీసర్ ఈర్ల తిరుపతయ్య, సచివాలయ సిబ్బంది రవి, రమణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాధా, మౌనిక,వెంకటరెడ్డి టిడిపి నాయకులు కాలంగి శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, గ్రామకమిటీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, ఏ ఏం సి చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి, జాన్ బనియన్,తర్లుపాడు మండల జనసేన అధ్యక్షులు చేతుల శ్రీను, బీజేపీ అధ్యక్షులు గాయం లక్ష్మి రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## మహాత్ముని ఆశయాలతో ముందుకు సాగుదాం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 02): జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలతో ముందుకు సాగుదామని నాయకులు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముందస్తుగా పట్టణంలో ఉన్న జాతక విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఆయన కార్యాలయంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం అడ్డుకట్టగా నిలిచిన స్వాతంత్ర సమరయోధులను ఏనాడు దేశ ప్రజలు మరువకూడదన్నారు. వారి త్యాగాల ఫలితంగానే మనము ప్రస్తుతం స్వాతంత్రం ఫలాలను పొందుతున్నా మన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ లేకుంటే స్వాతంత్ర సిద్ధి లభించేది కాదన్నారు. వారి కష్ట ఫలితంగానే ప్రస్తుతం స్వాతంత్ర పొలాలను పొందుతున్నా మన్నారు. ప్రతి ఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామ వత్ అరుణబ్బాయి జడ్పిటిసి చేదురి విజయభాస్కర్ జిల్లా వైఎస్ఆర్సిపి నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి రాములునాయక్ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి నాయకులు జేబీవుల షేక్ వలి చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.




# 3నుండి 12 వరకు దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 02): త్రిపురాంతక మహా క్షేత్రం నందు ఈ నెల 03 వ తేదీ నుండి 12 వ తేది వరకు లోక కళ్యాణార్థం శ్రీ మహా కామేశ్వరి పీఠం ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి ఆనంద నిలయం అన్నదాన సత్రం వారి సహకారంతో దేవి శరన్నవరాత్ర మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు శ్రీ మహాకామేశ్వరి పీఠం ట్రస్ట్ ఫౌండర్ వజుల శారద సాయిరామ శర్మ మార్కాపురం ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశంలో తెలిపారు. భక్తులందరూ శరన్నవరాత్ర పురస్కృతముగా శ్రీ మహా విద్య నవదుర్గ యాగపూర్వక చండీయాగ మహోత్సవములు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. విలేకరుల సమావేశంలో తాళ్ళపల్లి ప్రసాద్, గోపాలుని రమేష్ లు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి తోడ్పడే పనులు మాత్రమే గుర్తించండి




అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 02): గ్రామ అభివృద్ధికి తోడ్పడే పనులు మాత్రమే గుర్తించాలని మార్కాపురం క్లస్టర్ ఏపీడి నిర్మలా దేవి తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. బద్వీడు చెర్లోపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ కి ముఖ్య అతిథిగా మార్కాపురం క్లస్టర్ ఏపీడి నిర్మలా దేవి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా 2025 -26 ఆర్థిక సంవత్సరం కి గ్రామ అభివృద్ధి, రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించి పనులు ఏర్పాటు చేయాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఒ మంత్రు నాయక్, సర్పంచ్ ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ మూడమంచు రాజారావు, పంచాయతీ కార్యదర్శి బాల కోటయ్య, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్2): బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించి అహింస, సత్యాగ్రహం ,శాంతి ఆయుధాలుగా చేసుకొని మనకు స్వాతంత్రం తీసుకొని వచ్చిన మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్ట పోతుల వెంకటేశ్వర్లు, నియోజకవర్గం అధ్యక్షులు యాపర్తి వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి ముటుకూరి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు బంగ్లా సుబ్బయ్య, పట్టణ గౌరవాధ్యక్షులు దొంత బాదరయ్య గౌడ్, పట్టణ అధికార ప్రతినిధి శిఖరం సుబ్బారావు, బీసీ నాయకులు షేక్ అబ్దుల్లా, యువజన నాయకుడు ఆర్ల గోపాలకృష్ణ, బీసీ నాయకులు అల్లూరయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కెనరాబ్యాంకు క్లర్క్ ఉద్యోగానికి నేతాజీ విద్యార్థి ఎంపిక

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 02): ఇన్స్టిట్యూట్ అఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ ( ఐ బి పి ఎస్) వారు విడుదల చేసిన ప్రభుత్వ రంగ బ్యాంకు క్లర్క్ ఉద్యోగాల తుది ఫలితాలలో మార్కాపురం పట్టణంలోని నేతాజీ ఇన్స్టిట్యూట్ అఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ (నైస్) నందు శిక్షణ పొందిన షేక్ లతీఫ్ కెనరా బ్యాంకు క్లర్క్ ఉద్యోగానికి ఎంపికైనట్లు సంస్థ గౌరవ సలహా దారులు కాశిరెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగం సాధించిన లతీఫ్ కు ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం తారకబ్రహ్మం, శేషు, గౌతమ్, ఫణికుమార్, ఫణింద్ర రెడ్డి, వీరభద్రారెడ్డి, రమణారెడ్డి అభినందనలు తెలిపారు.

# కిట్స్ లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 02): స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారనీ సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ పాల్గొని ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు,కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే రాముడు, కే కిషోర్ బాబు ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
3 గురువారం , అక్టోబర్ 2024

## ఉత్సాహంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



అగ్ని న్యూస్,పొదిలి (అక్టోబర్ 02): పొదిలి పట్టణంలో భారతీయ జనతా పార్టీ నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు హాజరై ప్రపంచంలో భారతదేశాన్ని అత్యున్నత స్థాయికి తీసుకు వెళుతున్న నరేంద్ర మోడీ సారథ్యంలో ముందుకు వెళుతున్న భారతీయ జనతా పార్టీలోకి రైతులు శ్రామికులు మేధావులు యువకులు అందరిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంలో రామయ్య, ఎస్ శ్రీనివాసరెడ్డి, ఆకుపాటి లక్ష్మణ, దోర్నాల రమణారెడ్డి, సయ్యద్ భాష, నాగేశ్వర రావు, కలువ మోహన్, గంధం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని అత్యధిక సంఖ్య లో సభ్యత్వ నమోదు చేయించారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి

అగ్ని న్యూస్,కంభం (అక్టోబర్ 02): ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. పట్టణంలోని శ్రీశైల సత్రం ఆఫీస్ వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కంభం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాదెళ్ల శ్రీను, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ధర్మకర్త గోళ్ళ రత్నం, బిజ్జాల కిషోర్,ఐతా కృష్ణ, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



## సర్పంచ్ సుబ్బారెడ్డి కి ప్రశంసా పత్రం

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(అక్టోబర్2): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గంజివారిపల్లి గిరిజన గూడెంలలో ప్రధానమంత్రి జన్-మన్ యోజన క్రింద అందరికి విద్యుత్ మీటర్లు కనెక్షన్లు అందించిన సందర్భంగా కలెక్టర్ తమిమ్ అన్సారియా పంపిన ప్రశంస పత్రాన్ని గంజివారిపల్లి గ్రామ సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ అల్లురయ్య చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం గ్రామసచివాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఉపాధి హామీ పథకం పై గ్రామ సభ నిర్వహించారు.



## నవరాత్రులు సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలి - డిఎస్పీ



అగ్ని న్యూస్,కంభం (అక్టోబర్ 02): పట్టణంలోని పోలీస్ స్టేషన్లో బుధవారం డిఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో అన్ని దేవాలయాల కమిటీలు, అన్ని మసీదుల కమిటీల సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. దసరా పండుగ పురస్కరించుకుని ఎక్కడ ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా దసరా పండుగ జరిగేందుకు అందరూ సహకరించాలని డి.ఎస్.పి విజ్ఞప్తి చేశారు. ఉద్దేశపూర్వకంగా ఎవరైనా అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరిస్తామని డిఎస్పి నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో కంభం సీఐ మల్లికార్జున, ఎస్సై పాల్గొన్నారు

## వికాస్ విద్యా నికేతన్ లో గాంధీ జయంతి వేడుకలు



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 02) : పట్టణంలోని ఓం సాయి వికాస్ విద్యా నికేతన్ లో గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంచిపెట్టారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ పానుగంటి శ్రీనివాస్, హెచ్ ఎం లు చలమారావు, రాధారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి కాశీం ను పరామర్శించిన రోహిత్ రెడ్డి



అగ్ని న్యూస్, తర్లుపాడు (అక్టోబర్ 02):తర్లుపాడు గ్రామానికి చెందిన కాశీం సోమవారం రాత్రి ద్విచక్ర వాహనం పై వెళుతూ గాయపడ్డారు. మార్కాపురం సిమ్స్ లో చికిత్స పొందుతున్న కాశీం ని టీడీపీ యువనేత కందుల రోహిత్ రెడ్డి పరామర్శించారు. కాశీం మార్కాపురం మండలం బోడిచర్ల పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న విషయం తెలిసిందే. రోహిత్ వెంట తర్లుపాడు టిడిపి నాయకులు గౌతుకట్ల సుబ్బయ్య, ఈర్ల పెద్ద కాశయ్య, షేక్ ఖాసీం వలి, వెన్నా రాజారామ్ రెడ్డి, దొడ్డా సుబ్బారెడ్డి లు ఉన్నారు.



# ప్రోటోకాల్ పాటించని పంచాయితీ కార్యదర్శి




అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 02):మండలంలోని సీతానాగులవరం గ్రామ పంచాయితీ కార్యదర్శి బాలకృష్ణ గ్రామ సభకు సర్పంచ్ టి ఆంజనేయులు కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా గ్రామ సభ నిర్వహించారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సభ నిర్వహించేటప్పుడు గ్రామ ప్రధమ పౌరుడు అయిన సర్పంచ్ తప్పనిసరి అని పంచాయితీ కార్యదర్శి బాలకృష్ణ తెలియకపోగా నిర్లక్ష్యం వహించటం పై సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శి పై తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఆంజనేయులు కోరారు.

# పోలీసు స్టేషన్ లో గాంధీ జయంతి వేడుకలు



అగ్నిన్యూస్,పెద్దదోర్నాల(అక్టోబర్ 2): మహాత్మా గాంధీ జయంతి వేడుకలు పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వి.మహేష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ లకు నివాళి అర్పించిన పోలీసులు



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 02): పట్టణ పోలీస్ స్టేషన్లో బుధ వారం జాతిపిత మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ సైదుబాబు, ఏ ఎస్సైలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతి పిత కు ఘన నివాళులు





అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (అక్టోబర్ 02):పెద్ద దోర్నాల లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గాంధీ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ చిత్తూరు హారిక ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంతాలని అన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి సచివాలయ సిబ్బంది ఏపీవో దర్శనం నాగయ్య, కూటమి నాయకులు టిడిపి కన్వీనర్ ఏరువ మల్లికార్జున రెడ్డి, జనసేన కన్వీనర్ కేతి మురళి,బట్టు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సిపి ఆధ్వర్యంలో....,

పట్టణంలోని నటరాజ్ సెంటర్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వైకాపా నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కన్వీనర్ గంటా రమణారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం అడ్డుకట్టగా నిలిచిన స్వాతంత్ర సమరయోధులను ఏనాడు దేశ ప్రజలు మరువకూడదన్నారు. ప్రతి ఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిత్తూరు హారిక,గుమ్మ ఎల్లేష్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం సెక్యూరిటీ ఆఫీసర్ ని మర్యాద పూర్వకంగా కలసిన సి ఐ సుబ్బారావు



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 02): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యాలయం సెక్యూరిటీ విభాగం అధికారి( డీఎస్పీ ) డాక్టర్ టి.యశ్వంత్ స్వంత పని మీద మార్కాపురం వచ్చారు. విషయం తెలుసుకున్న మార్కాపురం సీఐ సుబ్బారావు, ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)